## అధైర్య పడొద్దు అండగా ఉంటా..

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, ఫిబ్రవరి 26: ప్రతి కార్యక ర్తకు అండగా ఉంటామని.. అధైర్య పడొ ద్దని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నా రు. బుధవారం మండలంలోని నాయినోనిపల్లి మాజీ సర్పంచ్ చిన్నచె న్నయ్య తమ్ముడు సత్యయ్య, ఇబ్రహీం బా ద్‌కు చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి యాదయ్య నాన్నమ్మ నర్సమ్మ మృతిచెందారు. మాజీ మంత్రి బుధవారం వారి ఇండ్లకు వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరేం దర్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, చెన్నయ్య, జంబులయ్య, బసిరెడ్డి, కురు మూర్తిగౌడ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, ఫిబ్రవరి 26: మున్సిపాలిటీ లోని ఐదో వార్డు బీసీ కాల నీలో నూత నంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యే వాకిటి శ్రీహ రి భూమిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మక్తల్ బొడ్రాయి స్థాపన కమిటీ ఆధ్వ ర్యంలో బీసీకాల నీలో నూతనంగా ని ర్మించ బోతున్న ఆంజనేయ స్వామి ఆల యానికి అవసరమైన నిధులను సమకూ ర్చేందుకు తమవంతు సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కార్య క్ర మంలో రాజకీయ పార్టీల నాయ కులు, పట్టణ ప్రముఖులు, హిందువులు, బీసీ కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

## చికిత్సపొందుతూ యువకుడి మృతి

- కండ్లను దానం చేసిన కుటుంబ సభ్యులు



రఘువీర్ (ఫైల్)

ఊట్కూర్, ఫిబ్రవరి 26: మండల కేంద్రం లోని ఈశ్వర్‌మందిర్ కాలనీకి చెందిన మొగు లాయి రఘువీర్ (35) ఈనెల 11న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతిచెందిన యువ కుడి కండ్లను కుటుంబ సభ్యులు హైదరా బాద్ లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి దవా ఖానకు దానం చేసి నట్లు తెలిపారు. తాను చని పోతూ మరొకరికి కంటి చూపును ప్రసాదించిన రఘువీర్ మృతిపై పలు వురు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటిం చారు. స్వగ్రామంలో అంత్యక్రియలను నిర్వహించారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి

భూత్పూర్, ఫిబ్రవరి 26: పట్టణం లోని మునిరంగస్వామి ఆలయం వెనుక మంగళవారం రాత్రి అనుమానాస్ప దంగా మహిళ మృతి చెందినట్లు ఎస్సై చంద్ర శేఖర్ తెలిపారు. మృతురాలు మండంలోని కొత్తమొల్గరకు చెందిన రంగమ్మ(50) కల్లుకు బానిసై మంగళ వారం ఇంటినుంచి వెళ్లింది. రాత్రి ఎవరో బండరాయితో కొట్టి చంపినట్లు పేర్కొ న్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలి పారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బాలానగర్(రాజాపూర్), ఫిబ్రవరి 26: రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోని దుందుబీ వాగులోంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్ర మంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం మధ్యాహ్నం పట్టుకున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు. మండలం లోని నందిగామకు చెందిన గొడుగు వంశీ, పాల్కొండ శివకుమార్ ముదిరెడ్డి పల్లి, నందిగామ మధ్య రైల్వేవంతెన సమీపంలోని వాగులోంచి మధ్యాహ్నం 1:30 గంట ప్రాంతంలో ఇసుకను అక్ర మంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

## భవానీమాత ఆలయంలోకి ఆకతాయి

- పట్టుకొని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు
- నిందితుడి రిమాండ్: సీఐ గాంధీనాయక్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 26: మండలం లోని కొల్లూరు భవానీమాత ఆలయం లోకి మంగ ళవారం రాత్రి ఒక ఆకతాయి( అన్యమతస్తుడు) ప్రవేశించి చిల్లర పనులు చేయడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. రాజాపూర్ మండలం తిర్మలాపూ ర్‌కు చెందిన ఒక యువకుడు మంగళ వారం రాత్రి కొల్లూరులోని భవానీమాత ఆలయంలోకి ప్రవేశించి..అమ్మవారి విగ్ర హంపై ఉన్న చీరలు, గాజులు, పుస్తె తది తర వస్తువులను తొలగించాడు. గమనిం చిన గ్రామ యువకులు, గ్రామస్తులు అక్కడికి వెళ్లి యువకుడికి దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న సీఐ గాంధీనాయక్, ఎస్సై విక్రమ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరు కొని యువకుడిని అదుపులోకి తీసుకు న్నారు. ఈ ఘటనతో గ్రామస్తులు ఒక్క సారిగా ఆందో ళనకు దిగారు. తాము పవి త్రంగా భావించే అమ్మవారి ఆలయం లోకి ఆకతాయి వెళ్లి..అమ్మవారి గుడిని అపవిత్రం చేశాడంటూ ఆందో ళనకు దిగారు. సీఐ గాంధీనాయక్ రంగంలోకి దిగి.. అదేరోజు రాత్రి ఆలయంలో గ్రామ పెద్దలతో పూజలు చేయించి అమ్మవారికి నూతనంగా చీరలు, ఇతర వస్తువులతో ముస్తాబు చేయించారు. నిందితుడిని కఠి నంగా శిక్షించాలని గ్రామస్తులు ఆందో ళ నకు దిగారు. అనంతరం ఘటనపై పోలీ సులకు గ్రామ యువకులు లిఖిత పూర్వ కంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సీఐని వివరణ కోరగా.. ఆలయంలోకి వెళ్లి చిల్లర పనులు చేసిన యువకుడిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తర లించినట్లు తెలిపారు.



ఆకతాయి

# పట్టపగలే తోడేస్తున్నారు!

- బండర్‌పల్లి వద్ద ఇసుక అక్రమ రవాణా
- జేసీబీలు పెట్టి ఊకచెట్టువాగును ఖాళీ చేస్తున్న వైనం
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసు శాఖాధికారులు

దేవరకద్ర, ఫిబ్రవరి 26: మండలంలోని బండర్‌పల్లి ఊకచెట్టువాగులో ప్రతిరోజూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే లేదు. మండలం లోని గురకొండ సమీపంలో ఉన్నవాగు నుంచి ప్రతి రోజూ వాగులో జేసీబీలను ఏర్పాటు చేసి భారత్ బెంజు లతో యథేచ్ఛగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రతిరోజూ రాత్రి పగలు తేడాలేకుండా ఇసుక తరలిం పుతో ఇసుక మాఫియా రూ.లక్షలు సంపాదిస్తున్నారు. అంతర్రాష్ట్ర రహదారి సమీపంలోనే ఊకచెట్టువాగు ఉండడంతో అక్రమంగా ఇసుక తరలించినా అధికా రులు పట్టించు కోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వాగులో నీరు ఉంటుందనే ఉద్దేశంతో వాగు సమీప గ్రామంలోని రైతులు వరిపంటలను సాగు చేసుకోగా.. ప్రతిరోజూ టిప్పర్ల ద్వారా ఇసుక తరలించడంతో భూగ ర్భజలాలు అడ్డుగంటిపోయి వరిపంటలు ఎండిపోయో పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేవదన వ్యక్తం చేస్తు న్నారు. వేసవిలో సాగు, తాగు నీటి సమస్యలు తలెత్త కుండా అధికారులు ఇసుకను తరలించకుండా చర్యలు తీసు కోహాలని రైతులు కోరుతున్నారు.

**దేవరకద్ర పరిధిలో ఇసుక తరలింపు లేదు**

దేవరకద్ర మండల సమీపంలోని గూరకొండ శివా రులో ఇసుక తరలించడంలేదు. నారాయణపేట జిల్లా రాకొండ శివారులో ఇసుక తరలిస్తున్నారు. దేవరకద్ర మండలంలో ఆయా గ్రామాల వాగుల నుంచి ఎక్కడా ఇసుక తరిలించేందుకు అనుమతి ఇవ్వలేదు. అక్రమంగా ఇసుక తరలించకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- కృష్ణయ్య, తాసీల్దార్, దేవరకద్ర



బండర్‌పల్లి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక

## అక్రమంగా ఇసుక రవాణా

- రాత్రిళ్లు ఇతర ప్రాంతాలకు తరలింపు
- అధికారులకు ఫిర్యాదుచేసినా ఫలితం శూన్యం



వేపూర్ వాగునుంచి రాత్రిపూట ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు

హన్వాడ, ఫిబ్రవరి 26: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని సీఎం రేవం త్‌రెడ్డి ప్రక టనలు చేస్తున్నా.. మరోపక్క ఎలాంటి అనుమతులు లేకుం డాడ విచ్చలవిడిగా రాత్రిళ్లు అక్రమంగా ఇసుక తరలిస్తు న్నారు. మండలంలోని వేపూర్, రామన్నపల్లి వాగునుంచి రాత్రికి ట్రాక్టర్ల ద్వారా వాగు నుంచి తీసుకొచ్చి గ్రామం సమీ పంలో ఒక్క దగ్గర డంప్ చేసి రాత్రి 11గంటల నుంచి తెల్ల వారుజాము వరకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. లేకుంటే ట్రాక్టర్ వాగు నుంచే తీసుకెళ్తున్నారు. బుద్దారం నుంచి కూడా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. రాత్రివే ళల్లో ఇతర ప్రాంతాలకు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నా రని ఆయా గ్రామాల ప్రజలు మండలాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అలాగే అనుమ తులు లేకుండా ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలిస్తున్నారని పోలీసులకు పలుమార్లు చెప్పినా చూసీచూడనట్లు వ్యవహరి స్తున్నారని.. ఇక ఎవరికి చెప్పినా ఎలాంటి ఫలితం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ఇసుకకు రూ.4వేల నుంచి 5వేలు వసూలు చేస్తున్నారు. కొంతమంది కొన్ని ట్రిప్పులకు రెవెన్యూ అధికారులతో అనుమతులు తీసు కొని ఇదేసాకుగా అందనంగా ఇసుకను తరలిస్తున్నారు. మరి కొంతమంది నాయకుల అండతో రాత్రిపూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటి కైనా రెవెన్యూ అధికారులు స్పందించి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాని ఆయా గ్రామాలవా సులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన మక్తల్ రైతులు

మక్తల్, ఫిబ్రవరి 26: యాసంగిలో వరిపంట సాగు చేసిన రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కృష్ణానదికి ఎగువ ప్రాంతాల నుంచి నీటిని విడుదల చేయించినందుకు కృతజ్ఞతాభా వంతో మక్తల్ రైతులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని బుధవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నదీతీర ప్రాంతంతోపాటు భీమా కెనాల్ పరివాహక ప్రాంతాల్లో వరిపంట సాగు చేసిన రైతులు, పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి, మంత్రి జూపల్లి కృష్ణా రావు సార థ్యంలో 15రోజుల కిందట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి నారాయ ణపూర్ రిజర్వాయర్ నుంచి ఐదు టీఎంసీల నీటిని కృష్ణానదికి విడుదల చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. కృష్ణానదికి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటిని ఒడిసిపట్టేందుకు భీమా ఫేస్ వన్‌లో అంతర్భాగమైన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలె న్సింగ్ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్లకు మక్తల్ మండలంలోని చిన్నగోపులాపూర్ ఫేస్ వన్ నుంచి పంపింగ్ ప్రారంభించి నీటిని తరలి స్తున్న రైతులకు తెలిపారు. ఎమ్మెల్యేను సన్మానిం చిన వారిలో మక్తల్ పట్టణ, మండల రైతులు తది తరులు ఉన్నారు.



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని సన్మానిస్తున్న మక్తల్ రైతులు

## అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

ధన్వాడ, ఫిబ్రవరి 26: మండలంలో చాలామంది నిరుపే దలు రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వాలని మాజీ ఎంపీ టీసీ సుధీర్ కుమార్ రావు కోరారు. బుధవారం ఆయన ధన్వా డలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం మార్చి 1వ తేదీ నుంచి నిరుపేదలకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని చెప్పిం దని.. 2013లో దర ఖాస్తు చేసుకున్న వారికి కాకుండా ఇటీవల జరిగిన ప్రజాపాలన గ్రామసభలో రేషన్‌కార్డుల కోసం దర ఖాస్తు చేసు కున్న పేదలందరికీ కూడా రేషన్‌కార్డులు ఇవ్వాల న్నారు. సమావేశంలో పార్టీ నాయ కులు వడ్ల శాంతికుమార్, మల్లేశ్‌గౌడ్, శివారెడ్డి, ఇర్ఫాన్, కురువ నవీన్, రఫీయుద్దీన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై జ్యోతి వెలిగించడం ఆనవాయితీ

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 26 : ఖిల్లాఘణపురంలోని విఘ్నే శ్వర గుట్టపై ప్రతి ఏడాది మహాశివరాత్రి రోజు జ్యోతిని వెలిగిం చడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ మాజీ సర్పంచు వెంక టరమణ తెలిపారు. అందులో భాగంగానే ఈ ఏడాది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని విఘ్నేశ్వర గుట్టపై జ్యోతిని వెలి గించడం జరిగిందని ఆయన చెప్పారు. భక్తులు, యువకులతో కలిసి గ్రామంలోని మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి గుట్టపైకి బయల్దేరి వెళ్లి అక్కడ జ్యోతిని వెలిగించారు. మండలంలోని ఆయా గ్రామాలలో శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

## వృథాగా బోర్లు.. పట్టించుకోని అధికారులు

హన్వాడ, ఫిబ్రవరి 26: వేసవిలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడొద్దని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మండలంలోని ఆయా గ్రామాల్లో బోర్లు వేయించారు. వేసిన బోర్లల్లో నీళ్లు పుష్కలంగా పడినా కొన్ని బోర్లల్లో మోటర్లు అమర్చారు.. మరికొన్ని మరమ్మతులు చేయలేక నిరుపయోగంగా మారాయి. రూ. లక్షలు వెచ్చించి బోర్లు వేసినా వాటిలో మోటర్లు దింప్పకపోవడంతో ప్రజలు తాగునీటికి తంటాలు పడుతున్నారు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టంకరలో మూడు బోర్లు వేయగా వాటిలో పుష్కలంగా నాళ్లు పడ్డాయి. కానీ ఒక్క దానిలో మాత్రమే మోటర్ దిప్పాడం జరిగిందని అధికారులు తెలిపారు. బోర్లను వృథాగా ఉడడంతో ఎలాంటి ఉపయోగం అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బోటర్లు దిచ్చి ప్రజలకు తాగునీరు అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



టంకరలో వృథాగా ఉన్న బోరు

## పండ్లు పంపిణీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26: జిల్లా కే ద్రంలోని పెద్దశివాలయంలో బుధవారం మారుతి అప్పగౌలి, భీమప్ప బైర్‌వాడి, వాండ్ల సచిన్, రాజు బైర్‌వాడే ఆధ్వర్యంలో ఉపావాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. బైర్‌వాడి వంశీయులు గౌలి కిశోర్, గౌలి మదన్, దిలీప్‌గౌలి, వెంకట్ బైర్ వాడి కుటుంబ సభ్యులను రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్ అభినందించారు.

## ముగిసిన బాస్కెట్‌బాల్ ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 26: జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ సెలక్షన్ ట్రాయల్స్ బుధవారం ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి బాలుర విభాగంలో 110మంది క్రీడాకారులు హాజరుకాగా 25 మంది ఎంపికయ్యారు. కాగా బాలికల విభాగంలో 80 మంది క్రీడారులు హాజరుకాగా 20 మంది ఎంపి కైనట్లు అసోసి యేషన్ అధ్యక్షుడు మక్సూద్‌బిన్ అహ్మద్ జాకీర్ తెలిపారు. ఎంపికైన క్రీడాకా రులు పుదుచ్చేరిలో ఏప్రిల్ 9 నుంచి 16 వరకు జరిగే 40వ జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో క్రీడాసంఘం అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నసురల్లా హైదర్, న్యాయవాది మనో హర్‌రెడ్డి, సుభాన్‌జీ, ఫారుక్ ముఖరం, గోపాల్, అర్షద్ అలీ, ఇలియాజ్ పాల్గొన్నారు.



ఎంపికలో పోటీపడుతున్న బాలుర క్రీడాకారులు

## ఆత్మకూర్‌లో ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

అమరచింత, ఫిబ్రవరి 26 : వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఆత్మకూర్ పట్టణం లో చెర్ల పరమేశ్వస్వామి జా తర బ్రహ్మోత్సవాల్లో భాగం గా మూడురోజుల పాటు ఉమ్మడిజిల్లాల స్థాయిలో జాతర మైదా నంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామ ని జాతరకమిటీ అధ్యక్ష కార్య దర్శులు వెంకటనర్సింగ రావు, ప్రధాన కార్యదర్శి మనివర్ధన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు బుధవారం ఆత్మకూర్ ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. మొదటిరోజు సాయంత్రం 5గంటలకు పల్లకీసేవతో జాతర ప్రారంభం అవుతుందన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభం చేసేందుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు పలు వురు ప్రముఖులు హాజరవుతారని, మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.15వేలు. మూడోబ హుమతి రూ.10వేలు, నాలుగో బహుమతిగా రూ.5వేల నగదును అందజేస్తామని తెలిపారు. క్రీడాకారులు తమ పేర్లను 28 ఫిబ్రవరి లోపు నమోదు చేసుకునేందుకు 9494019675, 8499898925 నెంబర్లను సంప్రదిం చాలని సూచించారు. కార్యక్రమంలో జారత కమిటీ సల హాదారులు పరమేశ్, రహిమాతుల్లా, సభ్యులు సాయి రాఘవేంద్ర, నాగేశ్, పూజారి కరిబసయ్య పాల్గొన్నారు.

# హరహర మహాదేవ.. శంభోశంకర

- భక్తిశ్రద్ధలతో శివరాత్రి ఉత్సవాలు
- శివనామంతో మార్మోగిన శైవక్షేత్రాలు
- భక్తుల అభిషేకాలు, ప్రత్యేక పూజలు



నారాయణపేటలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో బారులుదీరిన భక్తులు

మహబూబ్‌నగర్ అర్బన్/పాలమూరు, ఫిబ్రవరి 26: జిల్లా కేంద్రంలోని కొత్తగంజ్ నీలకంఠ మల్లికార్జున స్వామి ఆలయంలో జాంగ్రా సంఘం, నీల కుక స్వామి, వీరన్నపేట శివాలయం, ఏనుగొండ సాంబశివాలయం, టీచర్స్ కాలనీ రామాలయం, మన్యంకొండ లక్ష్మీవేంక టేశ్వరస్వామి ఆల యంలోని శివాలయంలో బుధవారం మహాశివరాత్రి వేడు కలను బుధవారం ఘనంగా నిర్వహించారు.

**జడ్చర్ల మండలంలో..**

జడ్చర్ల, ఫిబ్రవరి 26: జడ్చర్ల మండలంలోని శివాలయా లకు భక్తులు పోటెత్తారు. అల్వాన్‌పల్లి సమీపంలోని మీనాం బరం వాగు ఒడ్డున పర్శవేదీశ్వర ఆలయం, జడ్చర్లలోని వేంక టేశ్వస్వామి ఆలయ ఆవరణలోని శివాలయం, గంగా పూర్‌రోడ్డులో త్రిలింగేశ్వరాలయం, సకలదేవతల ఆలయ ఆవరణలోని శివాలయంలో ఆలయ ధర్మకర్త రమేశ్ ఆధ్వ ర్యంలో, కొత్తతండా వద్ద చలమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. బాదేపల్లి పాతబజార్ లోని భాగేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనులపండువలా నిర్వహించారు. ఆలయాల వద్ద సీఐ కమ లాకర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో..**

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 26: కందూరు రామ లింగేశ్వరస్వామి ఆలయానికి బుధవారం వీఐపీల తాకిడి పెరి గింది. ఎస్పీ జానకి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డితోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకొన్నారు. పూజారులు రామ లింగశర్మ, సందీ ప్‌శర్మ, శివశర్మ, సాయిశర్మ పూర్వకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్, ఎస్పీ వేర్వేరుగా రామలింగేశ్వ రస్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఈవో రాజేశ్వర్‌శర్మ, చైర్మన్ రవీందర్‌శర్మ, నాగిరెడ్డి, శ్రీహరి, రవీందర్‌రెడ్డి, బుచ్చన్న గౌడ్, దేవన్నయాదవ్, మనోహర్, రాంచంద్రయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**మాగనూర్ మండలంలో..**

మాగనూర్/బాలానగర్/మిడ్జిల్, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని రామాలింగేశ్వర స్వామి ఆలయంలో బుధ వారం స్వామివారికి అభిషేక పూజలు చేశారు. బాలానగర్, నేరళ్లపల్లి, మోతీఘణపూర్, గుండేడు, ఉడిత్యాల, చిన్నరేవల్లి, నందారం, హేమాజీపూర్ తదితర గ్రామాల్లోని శివాలయా లకు వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. నందారం గుట్టపై వెలిసిన భవానీ రామలింగేశ్వర స్వామికి గ్రామస్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. మిడ్జిల్, వేముల, మసిగుండ్లపల్లి, బోయిన్‌పల్లి, కొత్తపల్లి, దోనూర్, వెలుగొ మ్ముల తదితర గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామున నుంచే శివాలయాల్లో భక్తుల రాకతో కిటకిటలాడాయి. ఉపవాసం ఉన్న భక్తులు ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.

**నారాయణపేట మండలంలో..**

నారాయణపేట టౌన్/ధన్వాడ/కృష్ణ, ఫిబ్రవరి 26: పట్ట ణంలోని బారం బవి శివాలయం, నీలకం ఠేశ్వర ఆలయం, లింగయ్య గుడి, బాహర్‌పేట్, పరిమళాపురం తదితర ప్రాంతాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆయా ఆలయాల్లో శివలింగానికి జల, ఫల, పుష్ప, చందన అభిషేకాలు చేశారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ధన్వాడ మండల కేంద్రంలోని వృద్ధ మల్లికార్జున స్వామి ఆలయంలో అర్చ కులు పటేల్ నర్సింహ సార థ్యంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణ మండలకేంద్రంలో పూజలు చేశారు.

**దేవరకద్ర మండలంలో..**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 26: కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లో బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామి వారికి పండ్లతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి శివపురాణాలు, శివనా మాలతో భజనలు చేస్తూ జాగరణ చేశారు.

**భూత్పూర్ మండలంలో..**

భూత్పూర్ మండలంలోని కరివెనలో మల్లయ్యగుట్టపై రథోత్సవం నిర్వహించారు. గురువారం మల్లయ్యకు బోనాల పండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, గోపా ల్‌రెడ్డి, యాదిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. భూత్పూర్‌లోని రామలింగేశ్వరస్వామి ఆల యంలో భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేశారు. బుధ వారం తెల్లవారు జామునుండే భక్తులు ఆలయంలో అర్చ నలు, అభిశేకాలను చేశారు.

**నవాబ్‌పేట మండలంలో..**

నవాబ్‌పేట, ఫిబ్రవరి 26: నవాబ్‌పేట పెద్ద శివాలయం, ఫతేపూర్ మైసమ్మ ఆలయం, గురుకుంట సాయిబాబ ఆలయం, ఇప్పటూర్, కొల్లూరు శివాలయాల్లో భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నవాబ్‌పేట హను మాన్ ఆలయ ఆవరణలో బుధవారం సాయంత్రం శివపా ర్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో శివకు మార్, శివస్వామి, చిన్నయ్య, చంద్రశేఖర్, చెంద్రప్ప తదిత రులు పాల్గొన్నారు.

**ఊట్కూర్ మండలంలో..**

ఊట్కూర్/మహమ్మదా బాద్, ఫిబ్రవరి 26: మండలవ్యా ప్తంగా భక్తులు బుధవారం మహా శివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. భక్తులు ఉపావాస దీక్షలు కొనసా గించి శివాలయాలను పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. శివు డికి అభిషేకం, హోమం, శివపార్వతుల కల్యాణోత్సవం, అఖండ భజనలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని శివాలయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు చేశారు.